క్లుప్తంగా

సన్న బియ్యం సరఫరాపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్

భువనగిరిటౌన్ : సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం హైదరాబాద్ నుంచి పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్. చౌహాన్ తో కలిసి ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ నుంచి రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లయ్ మేనేజర్ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన చింతల



కేటీఆర్‌ను కలిసిన చింతల వెంకటేశ్వరరెడ్డి

భువనగిరి: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను శనివారం ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వరరెడ్డి హైదరాబాద్‌లో కలిసారు. ఈ సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న పార్టీ రజతోత్సవ సభకు భువనగిరి నియోజకవర్గం నుంచి జన సమీకరణ పై చర్చించారు. నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో జనం వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.

24న పాల రైతుల సదస్సు

భువనగిరి: ఆలేరులో ఈ నెల 24న నిర్వహించే పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు కోరారు. శనివారం భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలోని పాల సంఘం వద్ద రైతులతో కలిసి సదస్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మదర్ డెయిరీ డైరెక్టర్ కస్తూరి పాండు, రైతు సంఘం నాయకులు వెంకటేశం, విజయ డెయిరీ చైర్మన్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జికి సన్మానం



హైకోర్టు జడ్జిని సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

ఆలేరురూరల్: ఆలేరుకు చెందిన హైకోర్టు జడ్జి జస్టిస్ కళాసిక సుజన తన తల్లి మొదటి సంవత్సరీకం కార్యానికి శనివారం ఆలేరు పట్టణానికి వచ్చారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య, ఉపాధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, బొమ్మల మల్లేశం, కళాసికం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

అంకితభావంతో పనిచేసిన వారికి గుర్తింపు



వెంకటేశ్వర్లు దంపతులను సన్మానిస్తున్న యూనియన్ నాయకులు

రాజాపేట: అంకితభావంతో పనిచేసిన వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షురాలు ఉమ, మండల విద్యాధికారి చందా రమేష్ అన్నారు. శనివారం రాజాపేట ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు పులిపాటి వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ సన్మాన సభను ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లును సన్మానించారు.

విద్యార్థినికి సన్మానం



తాత్వికను సన్మానిస్తున్న సినాప్స్ సంస్థ జీఎం

అడ్డగూడూరు: మండల కేంద్రానికి చెందిన బాలెంల తాత్విక గత నెల సినాప్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ టాలెంట్ టెస్ట్‌లో ఆల్ ఇండియా ఐదవ ర్యాంక్, రాష్ట్రస్థాయి నాల్గవ ర్యాంక్ సాధించింది. ఈమేరకు శనివారం తాత్వికను హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో సినాప్స్ సంస్థ జీఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎం మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ మురళీకృష్ణ సన్మానించారు.

కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

భువనగిరిటౌన్ : ప్రధాన మంత్రి, హోంమంత్రి, కేంద్ర మంత్రిని అసభ్య పదజాలంతో దూషించిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేవైఎం నాయకులు శనివారం భువనగిరి పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారిలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, రత్నపురం బలరాం, జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, సుర్వి శ్రీనివాస్, నీలం రమేష్, భిక్షపతి, కోటేష్ పాల్గొన్నారు.

రోడ్లు వేశారు.. రక్షణ మరిచారు

ఆలేరురూరల్: గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూ.3.50 కోట్లతో నాలుగు నెలల క్రితం గొలనుకొండ నుంచి బాహద్దూర్‌పేట వరకు 12 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, నిర్వహణ లోపం, అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయకుండా వదిలేశారు. మూల మలుపులు ఉన్న చోట సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. ఈవిషయంపై ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందిస్తూ బీటీ రోడ్డును పరిశీలించి, సంబంధిత కాంట్రాక్టర్‌తో పనులు చేయిస్తామని తెలిపారు.



ఇరువైపులా మట్టి పోయకుండా వదిలేసిన బీటీ రోడ్డు

నివాసాల నడుమ మురుగు

ఆలేరురూరల్: ఆలేరు మున్సిపాలిటీలో 7వ వార్డు మైత్రికాలనీలో నివాసాల మధ్య మురుగు నీరు చేరింది. సమీపంలోని వడ్డెర బస్తీ నుంచి మురుగునీరు వస్తుండడంతోపాటు పైప్రాంతంలో ఉన్న నివాసాల నుంచి మురుగు నీరు ఈ ప్రాంతం వద్ద చేరి కుంటను తలపిస్తోంది. దీంతో ఈగలు, దోమలు పెరిగిపోయాయి. దుర్వాసనతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ కమిషనర్‌కు నాలుగు సార్లు వినతిపత్రం అందజేసినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.



ఇళ్ల మధ్య నిలిచిన మురుగునీరు

రజతోత్సవ మహాసభను జయప్రదం చేయాలి



వలిగొండ : బీఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి

● మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

వలిగొండ : వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కోరారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచులను ఎక్కువ సంఖ్యలో గెలిపించుకొని బీఆర్ఎస్ సత్తాను చాటాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, పనుమటి మమత నరేందర్ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి, డేగల పాండరి, పల్సం రమేష్, మద్దెల మంజుల, పసల అన్న అమెరి, అయిటిపాముల ప్రభాకర్, జాని అఫ్రోజ్, పల్సం రాజు, స్వర్ణలత పాల్గొన్నారు.

రజతోత్సవ సభ పోస్టర్ల ఆవిష్కరణ

యాదగిరిగుట్ట: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ యాదగిరిగుట్ట పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి పిలుపునిచ్చారు. శనివారం యాదగిరిగుట్ట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగించే ఈ రజతోత్సవ సభకు రైతులు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమయ్యారన్నారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ బాబా, ఆరె శ్రీధర్‌గౌడ్, చిత్తర్ల బాలయ్యగౌడ్, దేవపూజ అశోక్, పేరబోయిన సత్యనారాయణ యాదవ్, దావూద్, బండి వాసు, గడ్డం చంద్రం, కాంటేకార్ పవన్‌కుమార్, గుండ్లపల్లి వెంకటేష్‌గౌడ్, కల్వకొలను సతీష్‌రాజ్, నజీర్, కన్నప్ప, నర్సింగం పురుషోత్తం, గ్యాదపాక క్రాంతి, ఎండీ బాబా, కంసాని స్వామి, సూదగాని రాజాలు, అంకం నర్సింహ, బుడిగె సత్తయ్య, భిక్షాల ఎల్లస్వామి, శ్రీనివాస్, జాని, ఉప్పలయ్య తదితరులున్నారు.



యాదగిరిగుట్టలో రజతోత్సవ సభ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



రేణికుంటలో పిడుగుపాటుకు మృతి చెందిన మేకలు, గొర్రెల కళేబరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

రాజాపేట: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం రాజాపేట మండలంలోని చల్లూరు, రేణికుంట గ్రామంలో పిడుగుపాటుకు మృతి చెందిన ఆవు, పాడిగేదె, గొర్రెలు, మేకలను పరిశీలించారు. అనంతరం గొర్రెల కాపర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయోధ్యతో కలిసి బాధిత రైతులు బండి మల్లయ్య, ఎర్ర నర్సయ్యలను కలిసి పరామర్శించారు. రూ.10వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కలెక్టర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీర్ల ఐలయ్య మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులకు నష్టం జరిగితే ఆదుకుంటామన్నారు. మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలరాజుగౌడ్, విఠల్ నాయక్, నాయకులు పెంటయ్య గౌడ్, ఇంజ నరేష్, బాలయ్య, భిక్షపతి గౌడ్, కేదారి, సురేందర్, ఐరేని నవీన్, రంగ నరేష్, కళ్లెం పాండు తదితరులు పాల్గొన్నారు.

టీ తాగుతూ.. సమస్యలు తెలుసుకుంటూ..



రాజాపేటలో స్థానికులతో కలిసి టీ తాగుతున్న ప్రభుత్వ విప్ ఐలయ్య

రాజాపేట: మండలంలోని రేణికుంట గ్రామంలో పిడుగుపాటుతో జీవాలు చనిపోయి నష్టపోయిన బాధితులను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరామర్శించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని టీ కొట్టులో టీ తాగుతూ స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలువురు ఎమ్మెల్యేకు విన్నవించగా అక్కడి నుంచే అధికారులకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

పోరాటాలను ఉధృతం చేస్తాం

● ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

భువనగిరిటౌన్ : మహిళా హక్కుల సాధనకు పోరాటాలను ఉధృతం చేస్తామని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. మహిళా హక్కుల పరిరక్షణ సాధనే లక్ష్యంగా, అంబేద్కర్, పూలే ఆశయాల సాధన దిశగా ఐద్వా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర భువనగిరి పట్టణానికి శనివారం రాత్రి చేరుకుంది. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్‌రాం చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల అఘాయిత్యాలపై కఠినంగా వ్యవహరించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కులాంతర వివాహాలకు రక్షణ చట్టం తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.అరుణజ్యోతి, సహాయ కార్యదర్శులు ఆశలత, నల్లిగంటి రత్నమాల, నాగమణి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

చౌటుప్పల్ : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం చౌటుప్పల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు, వాటి నివారణపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్ అనిల్‌కుమార్, సిబ్బంది నరేష్, ప్రసాద్, నరేష్, భాగ్యానాయక్ పాల్గొన్నారు.

రామన్నపేటలో అగ్నిమాపక వారోత్సవాలు

రామన్నపేట : రామన్నపేటలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారోత్సవాల ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఎల్ఎఫ్ఆర్ బిక్కు, మధు, గిరిజన్‌రెడ్డి, రవి, ఇంద్రయ్య, నరేష్, కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

మోత్కూరు: అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మోత్కూరు ఫైర్ ఆఫీసర్ భీముడు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం మోత్కూరులోని మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్‌లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదం సంభవిస్తే 101కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది రామచంద్రం, జితేందర్‌రెడ్డి, రవీందర్ నాయక్, మహేందర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, జె.అంజయ్య, సిద్దిక్, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



చౌటుప్పల్ కస్తూర్బాగాంధీ విద్యాలయంలో అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

స్వయం ఉపాధి పొందాలి

సంస్థాన్ నారాయణపురం: మహిళలు ఆర్థికంగా స్వయం ఉపాధి పొందాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఉప్పల లింగస్వామి, అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుంక బాలచందర్ అన్నారు. శనివారం సంస్థాన్ నారాయణపురంలో అభయ ఫౌండేషన్, ఉప్పల లింగస్వామి సంయుక్తంగా చేపట్టిన ఉచిత కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన 36 మందికి కుట్టు మిషన్లు అందజేశారు. అదేవిధంగా సర్టిఫికెట్‌తోపాటు, ప్రతిభ చూపిన వారికి రూ.3,500 ప్రోత్సాహకం అందించారు. కార్యక్రమంలో నాయకులు గుత్త ప్రేంచందర్‌రెడ్డి, మందుగుల బాలకృష్ణ, రాచకొండ రమేష్‌బాబు, రత్తుపల్లి యాదయ్య, కొండ శ్రీకాంత్, నాగరాజు, అంజయ్య, రాజు, యాదగిరి, నవీన్ తదితరలున్నారు.

జై భీమ్, జై బాపు ర్యాలీ

గుండాల : జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం గుండాల మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ఎండీ షర్ఫొద్దీన్, ఇమ్మడి దశరథ గుప్తా, చిందం ప్రకాష్, అన్నెపర్తి యాదగిరి, బండారు వెంకటేష్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్మూలించాలి

మోటకొండూర్: డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్‌లను ప్రభుత్వం నిర్మూలించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ, గడ్డం వెంకటేశం డిమాండ్ చేశారు. శనివారం మోటకొండూర్ మండల కేంద్రానికి డీవైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, గోసంగి పరమేష్ పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్‌ల పాలనలో ఇబ్బందులు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్టలో ఆయా ప్రభుత్వ శాఖల్లో ఇన్‌చార్జ్‌ల పాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ అన్నారు. యాదగిరిగుట్టలో తహసీల్దార్, పోలీస్ స్టేషన్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రెగ్యులర్ అధికారులను నియమించేందుకు కృషి చేయాలని కోరుతూ శనివారం పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వారివెంట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, ఉపాధ్యక్షులు బందారపు మల్లేష్, కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్, ఆయా మోర్చాల అధ్యక్షులు బుచ్చిబాబు, మందోజి నరేష్, సీనియర్ నాయకులు ఉన్నారు.

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

రామన్నపేట: గ్రామాల్లోని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈఓ గవ్వ జ్యోతి కోరారు. రామన్నపేట మండలం కుంకుడుపాముల గ్రామంలో శనివారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అదేవిధంగా జనంపల్లిలోని జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు గ్రామంలో బడిబాట నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్ఎంలు విజయ, విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వలిగొండ: మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామంలో శనివారం జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి, కస్తూరి, కేశవలాల్, అరుంధతి, సరితాదేవి, కృష్ణమూర్తి, స్వర్ణలత, ఇస్మాయిల్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మంగమ్మ పాల్గొన్నారు.



వలిగొండ: ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

గుండాల: బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం గుండాల మండలం మాసాన్‌పల్లి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులపై తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ, బాలరాజు, నిజామ్, రవి పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం

అడ్డగూడూరు: మండలంలోని కోటమర్తి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ వెంకటయ్య ఆధ్వర్యంలో శనివారం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలతో అలరించారు. కార్యక్రమానికి ఎంఈఓ సబితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. కార్యక్రమంలో సంధ్య, సత్యనారాయణ, పాశం విష్ణువర్ధన్ రావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు నారాయణ, వీరయ్య, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవీందర్, సైదులు, నర్సింహారావు, మమత, రేణుక పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

29న చలో కలెక్టరేట్



మాట్లాడుతున్న జహంగీర్

భువనగిరిటౌన్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ఈనెల 29న నిర్వహిస్తున్న చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ కోరారు. శనివారం భువనగిరిలోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించి రెండు దశాబ్దాలు అయినా నేటికీ పనులు పూర్తి కాలేదన్నారు. ప్రాజెక్టుకు రూ.500 కోట్లు విడుదల చేసి పనులు పూర్తి చేయాలన్నారు. పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు వేగవంతం చేయాలన్నారు. పర్యాటక స్థలాలైన పోచంపల్లి, యాదగిరిగుట్ట, కొలనుపాక, ఇంద్రపాలనగరం, రాచకొండ రాజాపేట ప్రాంతాలను అభివృద్ధి చేసి కనీస వసతులు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, దాసరి పాండు, జిల్లా నాయకులు మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, లావుడియా రాజు, కార్యాలయ సెక్రటరీ రాంబాబు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 11వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కర్నాటి మోహన్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబానికి రాజీవ్ స్మారక ట్రస్ట్ చైర్మన్ రావుల మాధవరెడ్డి ఆర్థికసాయం ప్రకటించారు. ట్రస్ట్ ప్రతినిధులు ఎంఏ.ఖయ్యూం, నల్ల నర్సింహ శనివారం బాధిత కుటుంబానికి రూ.40వేలు అందజేశారు. వారివెంట గోశిక నర్సింహ, గోశిక వినయ్‌కుమార్, గోశిక రవి, గుర్రం పాండురంగ, కడవేరు వెంకటేశం, గోశిక ప్రభాకర్, కర్నాటి శ్రీశైలం, గోశిక నర్సింహ, అంజయ్య తదితరులున్నారు.

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యుడు పట్టూరి అంజయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. శనివారం ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు పరామర్శించి రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. వారి వెంట ఆలయ కమిటీ సభ్యులు బుర్ర యాదయ్య, బయ్యాని రాజు, బొల్లెపల్లి సీతయ్య, మర్రి ఆనందం, గుండు శ్రీను, మందుల సురేష్, పాలోజు శేఖరాచారి, బండారు వెంకట్‌రెడ్డి, చేతరాశి అంజయ్య తదితరులున్నారు.

వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన గంగదారి శ్రీనివాస్ ఇటీవల ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. శనివారం అదే గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి బాధితుడిని పరామర్శించి రూ.25 వేల ఆర్థికసాయం అందజేశారు.

సంక్షిప్త సమాచారం

➡ **రాయితీని సద్వినియోగం చేసుకోవాలి**

మోత్కూరు : ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు 25 శాతం రాయితీతో ఈ నెల 30 వరకు అవకాశం ఉందని, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మోత్కూరు మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్ అన్నారు. శనివారం మోత్కూరు మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లతో ఆయన సమావేశమయ్యారు. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపుపై ప్రతి ఒక్క దరఖాస్తుదారుడికి 25 శాతం తగ్గింపుతో ఈ నెల 30 చివరి తేదీ అనే సమాచారాన్ని చేరవేయాలని సూచించారు.

➡ **సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి**

చౌటుప్పల్ : విద్యార్థినులు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు బడుగు శ్రీరాములు అన్నారు. ఒత్తిడి, వైఫల్యాలు, జీవిత సవాళ్లను ఎదుర్కొనేలా విద్యార్థినులను సిద్ధం చేయడంలో భాగంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకులంలో శనివారం చెలిమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరోజమ్మ, పాలకూర్ల శివయ్య స్మారక ఫౌండేషన్ చైర్మన్ పాలకూర్ల మురళి పాల్గొన్నారు.

➡ **మహాసభల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ**

మోటకొండూర్: ఏఐటీయూసీ అనుబంధ సంఘం తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభ వాల్ పోస్టర్లను శనివారం మోటకొండూర్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో ఈ నెల 21.22 తేదీల్లో జరిగే సభకు కార్మికులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బీరకాయల మల్లేష్, కొల్లూరి మల్లేష్, వంగపల్లి నర్సింహ పాల్గొన్నారు.

➡ **ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటం**

రామన్నపేట: అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతరం పోరాటాలను కొనసాగిస్తుందని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం రామన్నపేటలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్‌గౌడ్, నాయకులు బాలగోని మల్లయ్య, గీతా పనివారల సంఘం మండల అధ్యక్షుడు గంగాపురం వెంకటయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.

➡ **ధాన్యానికి గిట్టుబాటు ధర పొందాలి**

తుర్కపల్లి: రైతులు ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని ఆలేరు మార్కెట్ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండల పరిధిలోని ఇబ్రహీంపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఝున్సీలక్ష్మీబాయి, ఏపీఎం యాదగిరి, ఏఈఓ తిరుమల రావు, సీసీ పరుశురాం, రత్న బాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

➡ **గోనె సంచులు, టార్పాలిన్లు అందించాలి**

చౌటుప్పల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమయ్యే గోనె సంచులు, టార్పాలిన్లు అందించాలని కోరుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య శనివారం కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్, గౌస్‌ఖాన్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

➡ **తడిసిన ధాన్యం పరిశీలన**

అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసుకున్న రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. శనివారం చౌటుప్పల్‌లోని వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.

➡ **సేఫ్టీ మోకులపై కార్మికులకు శిక్షణ**

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురంలో గీత కార్మికులకు శనివారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సేఫ్టీ మోకులపై శిక్షణ ఇచ్చారు. ఇందులో సంస్థాన్ నారాయణపురానికి చెందిన 45మంది, చిమిర్యాల గ్రామానికి చెందిన 25మంది గీత కార్మికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ బాలజీనాయక్, ఎస్ఐ శంకర్ తదితరులున్నారు.


➡ **వయోవృద్ధులను నిర్లక్ష్యం చేయొద్దు**

రాజాపేట: వయోవృద్ధులను నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ అనీల్‌కుమార్, తహసీల్దార్ అనిత అన్నారు. శనివారం రాజాపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో వయోవృద్ధుల సంక్షేమ చట్టానికి సంబంధించిన వాల్‌పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ రాపోలు రామచంద్రారెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు బల్ల దామోదర్, కార్యదర్శి బిర్రు సుదర్శన్, ఉపాధ్యక్షులు మిట్ట అంజయ్య, జ్ఞానేందర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

➡ **వెంచర్ పనులు నిలిపివేయాలని వినతి**

మోత్కూరు: మోత్కూరు మున్సిపాలిటీలోని సర్వే నంబర్ 457 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పక్కన ఉన్న అక్రమంగా చేస్తున్న వెంచర్ పనులు నిలిపివేయాలని మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్‌కు శనివారం పలువురు వినతిపత్రం అందజేశారు. వారిలో బయ్యని రాజు, పోచం సోమయ్య, ఎస్‌డీ జలాల్, నిలిగొండ కృష్ణ తదితరులున్నారు.

రన్ ఫర్ జీసస్



రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవులు

రామన్నపేట: రామన్నపేట మండలంలోని పల్లివాడ నుంచి రామన్నపేట వరకు శనివారం క్రైస్తవులు రన్ ఫర్ జీసస్ నిర్వహించారు. సువార్త సమైక్యతకు గాను ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్స్ రేపాల ప్రకాష్‌గుప్త, కేఏస్ పాల్, విద్యాసాగర్, జాన్ పాల్, సుదర్శన్, జెమ్స్, సుశీలా, డేవిడ్, భిక్షం, మాధ్యు, అబ్రహం కుమార్, జెస్సీ మార్టిన్, హెజీకా తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ యాత్ర అభినందనీయం

భువనగిరి: మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా యువతను చైతన్యం చేసేందుకు డీవైఎఫ్ఐ చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర అభినందనీయమని భువనగిరి రూరల్ ఎస్‌హెచ్ఓ సంతోష్‌కుమార్, డాక్టర్ ఎడ్ల అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ శివాని అధ్యక్షతన నిర్వహించిన యువ చైతన్య సైకిల్ యాత్ర సభకు వారు హాజరై మాట్లాడారు. యువత ఉపాధి అవకాశాలు, జీవిత లక్ష్య సాధన కోసం దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, భువనగిరి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొల్లేపల్లి కుమార్, మాజీ సర్పంచ్ మాకోలు సత్యం, మాజీ ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ, నాయకులు ఎడ్ల శ్రీనివాస్, గడ్డం వెంకటేష్, కృష్ణ, మధు, సురేష్, జగన్, మహేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.